18 వ వసంతంలోకి ...
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 8 మార్చి 2025
పేజీలు : 9

# సీఎం సహాయనిధి నిరుపేదలకు అండ



**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 07): ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల వైద్యం కోసం ఎంతో ఉపయోగకరమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ తాండకు చెందిన ఇస్లావత్ నీలమ్మకు రూ.43,500 మంజూరైన చెక్కును శుక్రవారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్థానిక నాయకులు పేదలకు అండగా నిలిచి, సీఎం సహాయనిధి పథకాన్ని మరింత మందికి చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు మందస్వామి పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధి

# కాంగ్రెస్‌తోనే సాధ్యం

**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 07 )గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని చప్టా తాండలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం మేడిగడ్డ శంకర్ కొండ తండాల మధ్య ప్రధాన రహదారి కత్వ వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. అందుకోసం ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు ప్రతి ఇంటికి అందేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. మిగతా 2లో

### కేసిఆర్ ఆలోచన నుండి వచ్చిందే

# లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు

- అధికారులు సర్వేకోసం వస్తే కాంగ్రెస్ నాయకులే అడ్డుకున్నారు
- వాళ్లలా మాట్లాడటానికి సంస్కారం అడ్డు వస్తుంది
- ఏడాది గడచినా ఆర్‌ఓబి ఊసులేదు
- 65 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్లలో చేసి చూపించాం
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 07): లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు అంశం మీద కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, అసలు లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు అనేది మాజీ ముఖ్యమంత్రి కే సిఆర్ ఆలోచన నుండి పుట్టిందనే విషయాన్ని మరచి పోవద్దని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మిగతా 2లో

### సుంకిరెడ్డి..

# సరిలేరు మీకెవ్వరూ..!

- విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంతో మూడు దశాబ్ధాలుగా ఐక్యతా ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు
- మెగా జాబ్‌మేళాలతో వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, ఉచిత అంబులెన్స్ సేవలు, కంటివైద్య శిబిరాలు, ఆపదలో ఉన్నపేదలకు ఆపన్న హస్తంతో ఆదుకుంటున్న టాస్క్ సీఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్‌కు నియోజకవర్గవ్యాప్తంగా జననీరాజనాలు
- ఈనెల 25న కల్వకుర్తిలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30కి పైగా కంపెనీలతో 3000మందికి ఉద్యోగాల కల్పనకు మెగా జాబ్‌మేళా
- వివరాలు వెల్లడించిన టాస్క్ సీఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



సేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 07): విద్య, వైద్యం, ఉపాధి లక్ష్యంతో మూడు దశాబ్ధాలుగా క్రిందట ఐక్యతా ఫౌండేషన్ ను స్థాపించి కోట్ల రూపాయల సొంత నిధులతో వివిధ సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు మిగతా 2లో

# మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు

- ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల
- నా జీవితంలో మొదటి గురువు నా తల్లి:కలెక్టర్ ప్రతీక్ జైన్
- కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 07):మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో టీజీఓ జిల్లా కమిటీ, మహిళా, శిశు, దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రముఖ బ్యాట్మెంటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత గుత్తా జ్వాల ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మిగతా 2లో

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ మెంబర్ బాలాజీ సింగ్, మాజీ ఎంపీపీ అనిత విజయ్, మాజీ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు, మాజీ ఉపసర్పంచ్ లు అంజన్ రెడ్డి, మల్లేష్ నాయక్, నాయకులు యాట నరసింహ, మానయ్య, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మెకానిక్ బాబా, విజయ్ రాథోడ్, జగన్, సురేష్ నాయక్, పంచాయతీ రాజ్ డిఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ అభిషేక్,ఎంపిఓ వినోద తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు



**మొదటిపేజీ తరువాయి...** మహిళలు సమాజం పట్ల అవగాహనతోపాటు తమ హక్కులపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలు విద్యను అభ్యసించడంతోపాటు ఆత్మవిశ్వాసంతో సమాజంలో ముందుకు వెళ్లాలని ఆమె తెలిపారు. సామాజిక మాధ్యమాల వల్ల మంచి చెడులను గ్రహిస్తూ సమాజంలో తోటి వారిని, కుటుంబాలలో మంచి మార్పులు తీసుకొచ్చే విధంగా మెసలుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా చిన్ననాటి నుండి అమ్మాయిలను ప్రోత్సహించాలని ఆమె హితవు పలికారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... నా జీవితంలో మొదటి గురువు తన తల్లి అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించిన విధంగా సమాజంలో అసమానతలకు గురికాకుండా, మహిళలను సమాన దృష్టితో చూడాలని తెలిపారు. మగవారి విజయం వెనక మహిళల సహకారం తప్పక ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలో మహిళా ఉద్యోగులు తమకు అప్పజెప్పిన పనులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, వారి విధిపట్ల ఉన్న అంకితభావానికి గర్విస్తున్నానని పేర్కొన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన వారిలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతో పాటుగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు. బొమ్మారాస్ పేట్ ఆశ్రమ పాఠశాల మహిళల ఉపాధ్యాయులు చేసిన బంజార నృత్యం, భరత నాట్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ వెంకటేష్, డిపిఓ జయసుధ, డిపిఆర్ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా క్రీడాకారులకు, కలెక్టరేట్, మున్సిపల్, రెవెన్యూ, విద్య, వైద్య, పోలీస్ మహిళా సిబ్బంది, అంగన్వాడి, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అంద జేశారు. కలెక్టరేట్ లో నిర్వహించిన రంగోలి, మ్యూజికల్ చైర్, చెస్ పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు, రక్తదానం చేసిన సిబ్బందికి అతిథుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

# మహిళల అభివృద్ధితోనే కుటుంబాల వృద్ధి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 07) మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబాలు వృద్ధి చెందుతాయని రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయ కులు, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము చెప్పారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆమనగల్లులో వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళలను పాపిశెట్టి రాము స్వేత దంపతులు సన్మానించి అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మహిళల అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మహిళలు సుఖసంతోషాలతో ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించడం అలవర్చుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వివిధ రంగాలలో సేవలు అందించే మహిళలు ప్రణీత, అంజుమ్, హర్షియా, సుజాత, సంధ్య, అర్చన, అనూష, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సుంకిరెడ్డి.. సరిలేరు మీకెవ్వరూ..!

**మొదటిపేజీ తరువాయి...** ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి. కాంగ్రెస్ ఎన్ఆర్ఐ ఫోరమ్ నేతగా ఉంటూనే పుట్టిపెరిగిన సొంతగడ్డ అభివృద్ధిని కాంక్షించి కల్వకుర్తి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తాండాలు మొదలు పట్టణాల వరకు కోట్ల రూపాయల నిధులతో దేవాలయాల నిర్మాణం, మరమ్మత్తులు, కాలనీలలో సిసిరోడ్లు, పాఠశాలల్లో శుద్ధజలప్లాంట్లు ఏర్పాటు, ఆధునిక విద్యా సామాగ్రి అందజేత తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అదేవిధంగా కల్వకుర్తి, ఆమనగల్లు పట్టణాల్లో నియోజకవర్గ పేదలందరి ప్రయోజనార్థం 6 ఉచిత అంబులెన్స్‌లను ఏర్పాటుచేయడమే కాకుండ జాబ్ మేళాలు, మెగా జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఐక్యతా ఫౌండేషన్ ను పేదలందరికి చేరువచేశారు. అంతేగాకుండ గత కొన్నిరోజుల కిందటే చెన్నైకు చెందిన శంకరా నేత్రాలయ వారిచే ఐక్యత ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి, ఆమనగల్లు పట్టణాల్లో ఉచిత కంటివైద్య శిబిరాలు ఏర్పాటుచేసి వేలాది మంది పేదలకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు చేయించడంతో పాటు కంటి అద్దాలు పంపిణీ చేశారు. అదేవిధంగా మహిళా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు కల్వకుర్తి, ఆమనగల్లు పట్టణాల్లో జాబ్ మేళాలు నిర్వహించి వందలాది మంది మహిళలకు ఉద్యోగాలు కల్పించారు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి. కాగా తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తూనే సొంత ప్రాంతమైన కల్వకుర్తి అభివృద్ధిలో ఐక్యతా ఫౌండేషన్ ద్వారా తనవంతు కృషిసల్పుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు.

# ఈనెల 25న కల్వకుర్తిలో మెగా జాబ్‌మేళా

- 30కి పైగా కంపెనీల్లో 3000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు చర్యలు
- నిరుద్యోగులంతా మెగా జాబ్‌మెళాను సద్వినీయోగం చేసుకోవాలి : టాస్క్ సిఓఓ, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి



మెగా జాబ్‌మేళా వివరాలు వెల్లడిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి , ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25న కల్వకుర్తి పట్టణంలో మెగా జాబ్ మేళాను ఏర్పాటుచేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కల్వకుర్తిలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం పక్కన ఉన్న సికెఆర్ ఫంక్షన్‌హాల్ నందు ఏర్పాటుచేస్తున్న ఈ మెగా జాబ్‌మేళాకు 30 కి పైగా పేరుగాంచిన వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, ఈ మెగా జాబ్ మేళా ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 3వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఈ మెగా జాబ్ మేళాలో అభ్యర్థుల విద్యార్హతలను బట్టి ఐటి, హాస్పిటలిటి, ఇ-కామర్స్, బ్యాంకింగ్, అకౌంటింగ్, బిపిఓ, హెల్త్, ఫార్మా, మ్యానుఫ్యాక్షరింగ్, సెక్యూరిటి గార్డులు, క్లీనర్స్, చెఫ్స్ తదితర ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఎంపిక చేసుకుంటారని సుంకిరెడ్డి వెల్లడించారు. మెగా జాబ్‌మేళాకు సంబంధించిన పూర్తివివరాలను ఈనెల 11న వెల్లడిస్తామని, ఈ అవకాశాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుద్యోగులైన యువతీ, యువకులు సద్వినీయోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి కోరారు.

# కేసిఆర్ ఆలోచన నుండి వచ్చిందే లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కాస్త సమయమివ్వాలనే ఉద్దేశ్యంతోనే ఇంతకాలం ఓపికగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి పనులకు నేడు కొత్తగా కొబ్బరి కాయలు కొడుతూ గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల మాదిరిగా నోటికి వచ్చినట్లు మాట్లాడటానికి తనకు సంస్కారం అడ్డువస్తుందన్నారు. నేను మీలా మాట్లాడలేనని, పదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధి పనుల గురించే బయటకు చెప్పలేదని లేని పోని విషయాలు ఎలా మాట్లాడగలనని ఎద్దేవా చేశారు. లక్షిదేవిపల్లి విషయంలో తట్టమట్టి వేయలేదంటున్న కాంగ్రెస్ నాయకులు అడ్డుకట్టవేయడానికి నది పారడం లేదనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. కృష్టానది నుండి ఎత్తిపోతల ద్వారా నీరు లిఫ్ట్ చేసేందుకు ఆరు రిజర్వాయర్లు అవసరమని గుర్తించామన్నారు. ఇందులో ఇప్పటికే ఐదు రిజర్వాయర్లు పూర్తి చేశామని ఆరవ రిజర్వాయర్ ఒకటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పూర్తి చేస్తే లక్ష్మిదేవిపల్లి ద్వారా నీరందించిన వారవుతారన్నారు. లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టు విషయమై అధికారులు ఏరియల్ సర్వే చేపడుతున్న సమయంలో అప్పట్లో కాంగ్రెస్ నాయకులే పద్మారం వద్ద ప్రాజెక్టు వద్దని దర్నా చేపట్టారని గుర్తు చేశారు. ప్రాజెక్టు కారణంగా కొన్ని గ్రామాలు ముంపునకు గురవుతుండటంతో ఎవరికి ఇబ్బంది కలగకూడదని అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ వద్దకు వెళ్లి 10 టిఎంసిల సామర్ధ్యం ఉన్న లక్షిదేవిపల్లి డిజైన్‌ను కాస్త 2.8 టిఎంసిలకు కుదించి డిజైన్‌లో మార్పు తేవడం జరిగిందన్నారు. లక్ష్మిదేవిపల్లి ప్రాజెక్టుపై కేసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంది కాబట్టే 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం 5646.20 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఇందుకు టెండర్లు పిలిచేందుకు ఈఎన్‌సి ఉత్తర్వులు కూడా ఇచ్చారని సంబంధిత జీవో కాపీలను ప్రదర్శించారు. ప్రభుత్వ జీవో లంటే ఉత్త కాగితాలు కావని, అభివృద్ధి పనులకు గాను గత ప్రభుత్వం జారీ చేసిన జీవోల మాదిరిగా నేడు కాంగ్రెస్ అభివృద్ధి పనుల జీవోలను జారీ చేసి చూపాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయాలు అంటగట్టడం మంచిది కాదని హితవు పలికారు. షాద్‌నగర్ నుండి మక్త మాదారం రోడ్డు మీదుగా చటాన్‌పల్లి వద్ద ఆర్‌వోబి మంజూరయ్యిందని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారి కోరిక మేరకే అండర్‌పాస్ ఏర్పాటుతో పాటు ఆర్‌వోబి పనులు ప్రారంబించామన్నారు. కాంట్రాక్టర్ కూడా చురుకుగా పనులు ప్రారంబించారని బీఆర్ఎస్ అధికారంలో ఉంటే ఈ పాటికి బ్రిడ్జ పూర్తయ్యేదన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఏడాది దాటినా ఆర్‌వోబి ఊసేలేదన్నారు. నియోజకవర్గంలో ప్రతి డిపార్ట్‌మెంట్‌లో తాము 65 ఏళ్లుగా చేయలేని అభివృద్ధిని పదేళ్లలో చేసి చూపామని, వాటిని ఆధారాలతో సహా నిరూపించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. షాద్‌నగర్ పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల కోసం 16.49 లక్షల నిధులను మంజూరు చేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి ఉంటే అదికూడా పూర్తయ్యేదని, ప్రస్తుతం పాలిటెక్నిక్ కళాశాల షాద్‌నగర్‌లో కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ప్రజా వ్యతిరేఖ పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. విద్యుత్ కోతలు, లో ఓల్టేజి సమస్య రైతులను పట్టి పీడిస్తుందని, ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంకాయల నారాయణ రెడ్డి మాట్లాడుతూ 10 ఏళ్ల కాలంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ చేసిన అభివృద్ధి ఎవ్వరూ చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన కార్యక్రమాలకే ప్రారంభాలు చేస్తూ కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ నాయకులు చేసే విమర్శలు వ్యక్తిగతంగా ఉండకూడదని హితవు పలికారు. మార్పు అనే నినాదంతో ఎన్నికల్లో ప్రచారం చేసుకున్న కాంగ్రె స్ అదికారంలోనికి వచ్చిన తరువాత టిఎస్ ను టిజిగా, తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ గీతం, సెక్రెటరే ట్ గేట్ మార్చారే కాని ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. అనవసంగా నోరుపారేసుకుని కాంగ్రెస్ నాయకులు నవ్వులపాలు కావద్దన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహకార సంఘం మాజీ చైర్మెన్ రాజావరప్రసాద్, మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ ఈట గణేశ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ నరేందర్, మాజీ వైస్ చైర్మెన్ నటరాజ్, నాయకులు మన్నె నారాయణ, లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, శ్రావన్ పట్వారి, విఠల్, పెంటనోళ్ల యాదగిరి, రవి యాదవ్, కానుగు అనంతయ్య, బీష్వ రామకృష్ణ, మురళీదర్ రెడ్డి, లక్ష్మినారాయణ గౌడ్, జూపల్లి శంకర్, జమాల్ ఖాన్, శీలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా 6 వ అదనపు న్యాయమూర్తి పావని ల తోపాటు సీనియర్,జూనియర్ కోర్టుల న్యాయమూర్తులు ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళా న్యాయవాదులతో పాటు ఇతర న్యాయవాదులు పాల్గొని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పలువురు మహిళా న్యాయవాదులను సత్కరించారు.

## నేడు గాజీపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు

★ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు

★ ఈ శిబిరంను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

★ నర్సింహులు పిలుపు



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 07)ః తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో నేడు శనివారం నాడు ఉచిత కంటి వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు. ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో శంకరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గం ఏ-బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు నేతృత్వంలో ఈ శిబిరం సాగనుంది. నరసింహులు నేతృత్వంలో ఇప్పటివరకు తాండూరు నియోజకవర్గంలోని మెజారిటీ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని చికిత్సలు చేసుకున్నారు. ఇక్కడ వైద్య శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు చేయడం,ఆపరేషన్స్ అవసరమున్న వారిని హైదరాబాద్ కు తరలించి అక్కడ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేసి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి వారివారి గ్రామాలకు తరలించడానికి నర్సింహులు నేతృత్వంలో సాగుతుంది. ఈ ఉచిత వైద్య శిబిరాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని లొంక నర్సింహులు కోరారు.పేషంట్స్ కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారివారి గ్రామాలకు వాహనాలపై తరలించడం జరుగుతుందని ఆయన అన్నారు.

## కీసర ప్రభుత్వ పాఠశాలలో పీఈటి ఉపాధ్యాయుడి దాడి - విద్యార్థినులకు తీవ్ర గాయాలు



కీసర,మేజర్ న్యూస్(మార్చి,07): ఆటల పిరియడ్‌లో పాల్గొనలేదు అనే కారణంతో పీఈటి ఉపాధ్యాయుడు విద్యార్థినులను విచక్షణ రహితంగా కొట్టిన ఘటన కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగింది. ఈ ఘటనలో గాయపడిన విద్యార్థినులు జ్వరంతో బాధపడుతున్నారు.సాయంత్రం ఇంటికి చేరిన విద్యార్థినులు జరిగిన సంఘటనను తల్లిదండ్రులకు తెలిపిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 8వ తరగతిలో చదువుతున్న ఏడుగురు విద్యార్థినులు డ్రిల్ పిరియడ్‌లో ఆటల కోసం వెళ్లలేదు. అదే సమయంలో ఓ ఉపాధ్యాయురాలు విద్యార్థినులకు తన ఇంట్లో జరిగిన శుభకార్య ఫోటోలను చూపిస్తుండగా, పీఈటి ఉపాధ్యాయుడు ఆనంద్ కోపంతో విద్యార్థినులపై దాడి చేశాడు.కర్రతో విచక్షణ రహితంగా కొట్టడంతో విద్యార్థినుల వీపు, చేతులపై గాయాలు ఏర్పడ్డాయి. ఈ ఘటనపై విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాలికలను నిర్దాక్షిణ్యంగా కొట్టిన ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పిల్లల భవిష్యత్తుపై ప్రభావం పడకుండా అధికారులు తక్షణమే విచారణ చేపట్టాలి అంటూ డిమాండ్ చేశారు.ఈ ఘటనపై స్పందిస్తూ ప్రధానోపాధ్యాయుడు శశిధర్, ఈ ఘటన గురువారం రాత్రి మా దృష్టికి వచ్చింది. వారానికి రెండు రోజులు 8వ తరగతి విద్యార్థులకు కరాటే క్లాస్ ఉంటుంది. అయితే, కొంతమంది విద్యార్థులు క్లాస్‌కు హాజరు కాలేదు. అదే సమయంలో హిందీ ఉపాధ్యాయురాలు మొబైల్‌లో శుభకార్య ఫోటోలను చూపిస్తుండగా, పీఈటి ఉపాధ్యాయుడు కోపోద్రిక్తుడై విద్యార్థినులపై చేయి చేసుకున్నట్లు తెలిసింది. ఇది తప్పు. అతనికి మెమో ఇచ్చి వివరణ తీసుకుంటూ తగిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.ఈ ఘటనపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## కీసర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులపై దాడి - పీఈటి ఉపాధ్యాయుడి సస్పెన్షన్

కీసర, మేజర్ న్యూస్ (మార్చి, 07):కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఈటి ఉపాధ్యాయుడు ఆనంద్ విద్యార్థినులపై దాడి చేసిన ఘటనపై విద్యాశాఖ అధికారుల కఠిన చర్యలు తీసుకున్నారు. విచక్షణ రహితంగా కొట్టిన ఈ ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శశిధర్ ప్రకటించారు.

దాడి ఘటనపై తల్లిదండ్రుల ఆగ్రహం...

గురువారం జరిగిన ఈ ఘటనలో 8వ తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థినులు తీవ్రంగా గాయపడ్డారు. డ్రిల్ పిరియడ్‌లో పాల్గొనలేదన్న కారణంతో పీఈటి ఉపాధ్యాయుడు ఆనంద్ విద్యార్థినులను కర్రతో కొట్టాడు. సాయంత్రం ఇంటికి చేరిన విద్యార్థినులు జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలుఈ ఘటనపై స్పందించిన జిల్లా విద్యా శాఖ అధికారిణి ఐ.విజయ కుమారి, మండల విద్యాశాఖ అధికారి శశిధర్ పీఈటి ఉపాధ్యాయుడు ఆనంద్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. శిక్షా విధానంలో ఇలాంటి హింసా చర్యలకు తావుండదని, దోషిపై విచారణ అనంతరం మరింత కఠిన చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.

పాఠశాల యాజమాన్యం స్పందన... ప్రధానోపాధ్యాయుడు శశిధర్ మాట్లాడుతూ, గురువారం రాత్రి ఈ ఘటన మా దృష్టికి వచ్చింది. విద్యార్థినుల ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకొని తక్షణమే తల్లిదండ్రులతో మాట్లాడాం. సంబంధిత ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదించాం. అందుకు అనుగుణంగా పీఈటి ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు అని తెలిపారు.ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపడుతున్నారు.

## కీసర మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షునిగా మంచాల మహేందర్ మాదిగ ఏకగ్రీవ ఎన్నిక



కీసర,మేజర్ న్యూస్(మార్చి,07): కీసర మండల ఎమ్మార్పీఎస్ (కఖ్కఖి) నూతన అధ్యక్షునిగా మంచాల మహేందర్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం కీసరగుట్టలో ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడి ఎంపిక జరగగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగా ప్రణయ్ మాదిగ మరియు కీసర మండల ఇంచార్జి బుడిగె జగన్ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పటి వరకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన బక్కని కుమార్ ఉన్నత విద్య కోసం పదవి నుంచి తప్పుకోగా, రాంపల్లి గ్రామానికి చెందిన మంచాల మహేందర్ మాదిగ కొత్తగా మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

ఇతర నియామకాలు:

★ తుడుం బాలరాజు ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు

★ నాగాయపల్లి సుజాత మహిళా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షురాలు

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పంగా ప్రణయ్ మాదిగ మాట్లాడుతూ... మాదిగల హక్కుల సాధన కోసం కీసర మండలంలో నూతన కమిటీ మరింత సమర్థంగా పని చేస్తుంది అన్నారు. అలాగే, నూతనంగా ఎన్నికైన నాయకులు సంఘాన్ని బలోపేతం చేసి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు బక్కని కుమార్ మాదిగ, మంచాల పెంటయ్య మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ (ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు), కంచ మీది సంతోష్ మాదిగ, కర్రె గణేష్ మాదిగ (మండల ప్రధాన కార్యదర్శి), గంగి ఆంజనేయులు (మండల అధికార ప్రతినిధి) తదితరులు పాల్గొన్నారు. కీసర మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మొరుగు రవీందర్ మాదిగ, రాంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల పరమేష్ మాదిగ, ఉపాధ్యక్షులు మీసాల భాస్కర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మంచాల నర్సింగ్ రావు మాదిగ, నీరుడు మధుబాబు మాదిగ, మీసాల శ్రీశైలం మాదిగ, కొమ్ము ఎల్లం మాదిగ, మంచాల రాహుల్ కృష్ణ మాదిగ, బందెల యాదగిరి మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 07) ఆమనగల్లు మండలం శంకర్ కొండ తండాలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగ్లీ రాములు ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ తండాలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేను వారు కలిసి తండాలో సీసీ రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంజ్య, మల్లేష్, శ్రీకాంత్, జైపాల్, అజయ్, రాకేష్, తాండ వాసులు పాల్గొన్నారు.

## ఉచిత పార్థివ వాహన సేవలలో అటెండర్ ఉద్యోగాలు - నేరుగా ఇంటర్వ్యూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 07)ః హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రి మరియు ఉస్మానియా ఆసుపత్రిలో ఉచిత పార్థివ వాహన సేవల కోసం ఈఎంఆర్ఐ - హెచ్ఈఆర్ఎఫ్ సంస్థ అంబులెన్స్ అటెండర్ పోస్టులకు నేరుగా అభ్యర్థులను ఆహ్వానిస్తోంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రోగ్రాం అధికారి షేక్ జాన్ షాహిద్ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఉద్యోగానికి కనీస విద్యార్హత ఏడవ తరగతి పాస్ లేదా ఫెయిల్ కాగా, అనుభవం అవసరం లేదు. ఉద్యోగ హోదా అంబులెన్స్ అటెండర్‌గా ఉంటుంది.ఇంటర్వ్యూలు జీవీకే ఈఎంఆర్ఐ రీజినల్ ఆఫీసులో, కింగ్ కోటి డిస్ట్రిక్ట్ గవర్నమెంట్ ఆసుపత్రిలో జరుగుతాయి. మార్చి ఎనిమిది, పది, పదకొండు తేదీల్లో ఉదయం పదకొండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, ఏడవ తరగతి పాస్ లేదా ఫెయిల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బ్యాంక్ పాస్‌బుక్ తీసుకురావాలని అధికారులు తెలిపారు.మరిన్ని వివరాలకు 9100799259 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON' BLE
SENIOR CIVIL JUDGE AT, SHADNAGAR
OS.No. 52 of 2022
Between:
N. Pandaiah
... Plaintiff
And
Kanugula Venkataiah
...Defendant
DEFENDANT / RESPONDENT:
Kanugula Venkatalah S/oLate. Ramulu. Age about 56 years, Occ. Agriculture, R/o H.No. 1-179, Venkatraopeta, Guttu Ippalapally, Talakondapally, R.R.District. Please take notice that the Plaintiff/ petitioner filed above Suit against the Defendant for Specific performance Agreement of Sale, the said posted to 21-04-2025, for your appearance. You the Defendant/Respondent directed you appear before this Hon'ble court, on 21-04-2025, at 10-30 AM either in person or through an advocate duly instructed by you, failing which the matter will be adjudicated accordance to Law.
(By order of the court)
N. SHASHI KANTH
Advocate.
H.No 8-6-58, Padmavathi Colony
Mahabubnagar
Cell : 9912192786, 8328312481

# మహిళా రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలి



▶▶ మండల పశుసంవర్ధక శాఖ వైద్యురాలు రేవతి

▶▶ మహిళా రైతులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 07): ప్రపంచంలో మహిళా మణులు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని మహిళా రైతులు ఆర్థిక స్వావలంబన సాధించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రేవతి,విర్‌బాక్ కంపెనీ మేనేజర్ అనిల్‌కుమార్ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కందుకూరు మండలంలోని చిప్పలపల్లిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో విర్‌బాక్ కంపెనీ మహిళ రైతులతో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పాడిపశువులపై అవగాహన సదస్సు నిర్వహించారు.పాల దిగుబడి మెళుకువలు,నట్టల నివారణ మందుల ప్రాముఖ్యత వివ రించారు. మహిళలు సంఘాలుగా ఏర్పడి పాలమార్కెట్-పాల రేటును నిర్ధారిండం, సహకార సంఘాలు ఏర్పడి దిగుబడులను సాధించడం వంటి సూచన లు సలహాలు అందించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు వెంకటేష్, డాక్టర్.సాజిత్,సిబ్బంది, మహిళా రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చక్కని చదువును నేర్పించాలి

## గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన యువన్ స్కూల్ యాజమాన్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 07):ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు చక్కని చదువు నేర్పించి, ఉన్నత శిఖరాలకు అందేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ యువన్ స్కూల్ లో శనివారం నిర్వహించనున్న గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన యువన్ స్కూల్ చైర్మన్ తాటి మహేష్, తాటి సుజాత. యువన్ స్కూల్ ఆహ్వాన మేరకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలలో పాల్గొంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా గ్యార నర్సింహ్మ

★కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడి చేతులమీదుగా సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మకు నియామకపత్రం అందజేత

★తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తా : కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మ





మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 07): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ మేరకు ఈనెల 5న సుద్ధపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటి ఎస్సీసెల్ అధ్యక్షులు పండి పెంటయ్య చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్యార నర్సింహ్మ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కాంగ్రెస్‌కు ఎస్సీలను చేరువచేసి పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. సుద్ధపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌గానే కాకుండ సుద్ధపల్లిలో ఉపాధిహామి క్షేత్రసహాయకుడిగా అహర్నిషలు వృత్తిధర్మాన్ని అంకిత భావంతో నిర్వర్తించి ప్రజలను కాంగ్రెస్‌కు చేరువచేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పధకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా, రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాయితీ రుణాలు అర్హులైన ఎస్సీ నిరుద్యోగులకు అందజేయడానికి పార్టీ అగ్రనాయకుల మార్గదర్శకాల మేరకు పనిచేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, యాచారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మస్కు నర్సింహ్మ, యాచారం కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కమలేశ్వర్, పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు చందుపట్ల యశస్విన్, సుద్దపల్లి కాంగ్రెస్ సీనియర్‌నాయకులు, యువజన కాంగ్రెస్ మండల మాజీ ఉపాధ్యక్షులు గజ్జె సత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 07 ) :శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో షాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన 42,04,872/-విలువ గల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసుదన్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వరాల లాంటివని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, కొమరబండ ఆలయ చైర్మన్ వెంకటయ్య,మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి,రవీందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్,లింగం,శేఖర్ రెడ్డి, మహేందర్ గౌడ్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గుండాల అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్, ఖుద్దూస్,శ్రీరామ్ రెడ్డి, నర్సిములు గౌడ్,దండు రాహుల్, గౌరీశ్వర్, సుభాష్ రెడ్డి,కృష్ణా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,రవీందర్ యాదవ్, జంగయ్య,రమేష్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 7): ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. చేవెళ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎవరిని లోపలికి అనుమతించవద్దన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట ప్రిన్సిపల్ శేఖర్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# తక్కువ ప్రెజర్ వాటర్‌తో ప్రజలు ఇక్కట్లు



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 7): తక్కువ ప్రెజర్ వాటర్‌తో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని నరేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని పలు కాలనీలలో లో ప్రెజర్ వాటర్ వస్తుండడంతో మున్సిపల్ జలమండలి కార్యాలయంలోని డిజిఎం మహేందర్‌నాయక్, ఎజిఎం మహేష్‌ని మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నరేంద్‌రెడ్డి నాయకులతో కలిసి సమస్యను వివరించారు. ఎండాకాలం వస్తుండడంతో నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని కాలనీలలో మంచి నీటి నల్లాలు లో ప్రెజర్‌తో వస్తున్నాయని ప్రెజర్ పెంచి మంచినీటి అవసరాలను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి. అంజన్‌కుమార్‌గౌడ్, సి.బీరప్ప, జె.సిద్ధప్ప, ఈ. నర్సింగ్‌రావు, బి. రవికాంత్‌రెడ్డి, నర్సింగ్‌రావు, ఆనంద్‌రావు, పి. ఒదెలు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలి

## దాసర్లపల్లి గ్రామస్తులు ఎంపీడీవోకు వినతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 07): మా గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో సరితకు దాసర్లపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. మండలంలోని దాసర్లపల్లి గ్రామ నాయకులు పొలమోని అశోక్,జె.దయాకర్, కృష్ణయ్య,రాజులు శుక్రవారం ఎంపీడివో కు వినతిపత్రం అందజేస్తూ... ఎండాకాలంలో రాకముందే త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఆందోళన చెందుతున్నామని,గత 20 రోజులుగా గ్రామంలో నీటి సమస్య ఏర్పడిందని,మిషన్ భగీరథ నీళ్లు 60 వేల లీటర్లు రావల్సిఉండగా గత కొన్ని రోజులుగా 50 వేల లీటర్లు వస్తున్నాయని గ్రామ ప్రజలకు సరిపోవడం లేదని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పలుమార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదని పేర్కొన్నారు. కొంతమంది వాటర్ ట్యాంకర్ల ద్వారా నీళ్లు పోసుకుంటున్నారని, పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోని నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవోను వారు కోరారు.

# ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ★రైతులకు భూ నష్టపరిహార చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(మార్చి07): ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ రైతులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేట కు సంబంధించిన రైతులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, తహశీల్దార్ కిషన్ లతో కలిసి నష్ట పరిహార చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు ఒకే దఫాలో నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని సూచించారు.దుద్యాల మండలం, హకీంపేటలో సర్వే నెంబర్ 252 లో 24 మంది రైతులు 32 ఎకరాల భూమిని బహుళార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహారం కింద 6.44 కోట్ల రూపాయల చెక్కులను అందజేయడం జరిగింది.

# ఢిల్లీలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో పాల్గొనాలి

▶▶ ఐదు దశాబ్దాల క్రితం తాండూరు వేదికగా బీసీ ఉద్యమాన్ని మొదలుపెట్టా ▶▶ నిబద్ధత కలిగిన బిసి ఉద్యమ నాయకులు రాజ్ కుమార్ సయ్యద్ శుకూర్లు ▶▶ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

▶▶ ఆర్ కృష్ణయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన తాండూర్ బీసీ నాయకులు రాజ్ కుమార్,

తాండూరు మేజర్ న్యుస్ (మార్చి 07):బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు జాతీయ స్థాయి ఢిల్లీలో చేపట్టే నిరసన కార్యక్రమాలలో తాండూర్ నుండి పెద్ద ఎత్తున పాలుపంచుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య శుక్రవారం నాడు తెలిపారు.జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకూర్ నేతృత్వంలో శుక్రవారం ఉదయం తాండూర్ నియోజవర్గ బీసీ మహిళా బీసీ సంఘం నాయకులు ఆర్ కృష్ణయ్య ను మర్యాదపూర్వకంగా హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ విద్య ఉద్యోగ రంగాల్లో గత పోరాటాలతో కొంత విజయం సాధించామని రాజ్యాధికారాన్ని సాధించడమే లక్ష్యంగా బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూనే విద్యార్థి నిరుద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు తాండూర్ ప్రాంతంలో బీసీలు ఎక్కువ జనాభాలో ఉన్నారని 50 సంవత్సరాల క్రితం బీసీ ఉద్యమాన్ని తాండూర్ నుండే మొదలుపెట్టానని ఆర్ కృష్ణయ్య అన్నారు. బీసీ నేతలు కందుకూరి రాజ్ కుమార్ సయ్యద్ సుకుర్ బీసీ సమస్యలపై అనేక పోరాటాలలో పాలుపంచుకున్నారని నిబద్ధత కలిగిన బీసీ ఉద్యమ నేతలు రాజ్ కుమార్ శుక్కుర్లు అని ఆర్ కృష్ణయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్ బీసీ మహిళ అధ్యక్షురాలు మధులత శ్రీనివాస్ చారి,మహిళా తాండూర్ డివిజన్ అధ్యక్షురాలు అనిత, ఉపాధ్యక్షురాలు మంజుల, నరసమ్మ, కార్యదర్శి జగదీశ్వరి, యలల మండల అధ్యక్షులు లక్ష్మణ చారి,యువ నాయకులు శ్రీనివాస్ అరుణ్ రాజ్ విజయ్ కుమార్,ఫయాజ్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## ★ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



మోమిన్పేట్, మేజర్న్యూస్ (మార్చి 07)ః విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చంద్రాయన్ పల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను ఎంఈఓ మల్లేశంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి భోజనం మంచి తాగు నీటి వలననే సాధ్యమని విద్యార్థులకు మంచి భోజనం తో పాటు చదువు అందించాలని సూచించారు. విద్యార్థులు అధికారులు పాఠశాలలో కొన్ని సమస్యలు ఉన్నావని అధ్యక్షుల వారి దృష్టికి తెచ్చారు. వెంటనే పాఠశాలలో సమస్యలు పరిష్కరించడానికి స్పీకర్ ప్రసాద్ కుమార్ సార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యలు పరిష్కరిస్తాం అన్నారు. అనంతరం భోజనాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. చక్కగా విద్యార్థులకు చదువు అందించి ప్రయోజకులను చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేశం, మోమిన్ పెట్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు సుభాష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాజీపూర్లో ఉచిత కంటి వైద్య శిబిరం

## ★కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు



పెద్దేముల్, మేజర్ న్యూస్(మార్చి 07):నేడు (శనివారం) పెద్దేముల్ మండల గాజీపూర్ గ్రామంలో (యల్ యన్ ఆర్) యువసేన అధ్వర్యంలో శంకర కంటి అసుపత్రి సౌజన్యం, జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద వైధ్యులు కంటి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందన్నారు.శిభిరంకు వచ్చు వారు తప్పకుండా ఆధార్కార్డు జిరాక్స్, ప్రస్తుతం వాడుతున్న మందులు , కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు తప్పకుండా ఉండాలన్నారు. అవసరం ఉన్న వారికి హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రికి తీసుకెళ్లి రుపాయి ఖర్చు లేకుండా ఆఫరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటి వరకు మంబాపూర్, ఇందూరు, గిర్మాపూర్, పెద్దేముల్, తట్టెపల్లితో పాటు పలు గ్రామాలల్లో యల్యన్ఆర్ యువసేప అధ్వర్యంలో ఉచిత కంటి శిభిరాలు చేయించడంతో పాటు వందల మందికి ఉచితంగా ఉంటి ఆఫరేషన్ చేయించడం జరిగిందన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాయాలి : ఎంపీడీవో రామకృష్ణ నాయక్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 07)ఃవిద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల పరిధిలోని కేజీబీవీ లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం దిశగా పయనించాలని చెప్పారు. మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన డిపిఆర్ఓ ఆఫీస్ సిబ్బంది సతీష్

## ★గుత్తాజ్వాల,కలెక్టర్ చేతులమీదుగా ప్రశాంస పత్రం అందుకున్న సతీష్




వికారాబాద్,మేజర్న్యూస్(మార్చి 07)ఃఅంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి, వైస్ చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం శిభిరంలో కలెక్టర్ సిసి నరేందర్, డిపిఆర్ఓ సిబ్బంది సతీష్ కుమార్ లతో పాటుగా వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం చేసిన సిబ్బందికి అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




బొంరాస్పేట్, మార్చి 7 (మేజర్న్యూస్): విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బొంరాస్పేట్ మండల కేంద్రంలోని రెయిన్బో పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. కలెక్టర్గా రాహుల్, డీఈవోగా సాయి, ఎంఈవోగా సాత్విక్, ప్రిన్సిపాల్గా సాహితియాదవ్, వైద్యురాలిగా సాయి నిహారిక, పీఈటీలుగా అఖిలేష్, కల్యాణ్, సంతోష్, రాంచరణ్తో పాటు 36 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, పార్వతి, స్వరూప, కవిత, యాదమ్మ, సన, నవనీత, అపర్ణ, శ్రీలత, సమ్రీన్, అర్చన, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# “స్థానికం” ఆశావాహులకు చుక్కలు చూపుతున్న చావులు.. పెళ్లిళ్లు

- సర్పంచ్‌లు, ఎంపిటిసి, జడ్‌పిటిసిల పదవీ కాలం ముగిసి యేడాది పూర్తయినా స్థానిక ఎన్నికలకు తొలగని అడ్డంకులు
- రిజర్వేషన్ల ఉత్కంఠ వేదిస్తున్నా.. ఓటర్లను మచ్చికచేసుకునేందుకు సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలతో మనోవేదనలో ఆశావాహులు
- హై హై నాయకా అంటూ ఆశావాహుల వెంట తిరుగుతూ నిత్యం మధ్యం, బిర్యానీలతో పూటగడుపుకుంటున్న సోమరీలు
- ఎంకి పెళ్ళి సుబ్బి చావుకొచ్చిన చందంగా స్థానిక ఎన్నికలకు ముందే ఖర్చులు తడిసి మోపేడవుతుండడంతో లబోదిబో మంటున్న ఆశావాహులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 07):గ్రామపంచాయతిలు, మండల, జిల్లా పరిషత్‌ల పాలకవర్గాలకు పదవీ కాలం ముగిసి యేడాది పూర్తయి నప్పటికి పాలక ప్రభుత్వాలు తిరిగి ఎన్నికలు నిర్వహించ కపోవ దంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నది. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో గ్రామ పంచాయతి, మండల, జిల్లా పరిషత్‌ల పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాల్సి వుంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో వార్డుసభ్యులు, సర్పంచ్‌లు మొదలు ఎంపిటిసి, జడ్‌పిటిసి అభ్యర్థులుగా బరిలో నిలువాలని ఉవ్విళ్ళూరుతున్న ఆశావాహుల్లో రిజర్వేషన్ల ఖరారు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ తీవ్రంగా వేదిస్తున్నప్పటికి ఓటర్లను ఆకర్షించేందుకు నిత్యం వివిధ సేవా కార్యక్రమాలు మొదలు చావులు, పెళ్ళీలకు ఆర్థికతోడ్పాటుకు దాచివుంచిన డబ్బులు కరిగి, తరిగిపోతుండడంతో చుక్కలు కనిపిస్తున్నాయని పలువురు ఆశావాహులు లబోదిబోమంటున్నారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ తమకు అనుకూలంగా వస్తుందన్న ధీమాతో గ్రామాల్లో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు అన్నా, తమ్మి, అక్కా, చెల్లి అని వరుసలు కలిపి పలుకరిస్తూ తమ తమ గ్రామాలు, తాండాలలో ఎవరింట్లో శుభకార్యం జరిగినా ముందుంటున్నారు. అంతేగాకుండ అనారోగ్యం మొదలు అనుకోనివిధంగా ప్రమాదాలకు గురై మృతిచెందినవారి కుటుంబాలను పరామర్శించి తోచినవిధంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అదేవిధంగా గ్రామల్లో తమ ప్రాబల్యం ప్రదర్శించుకునేందుకు ఆశావాహులు కొంతమంది సోమరితనానికి అలవాటుపడ్డవారికి మధ్యం, బిర్యానీలను ఇచ్చి వెంటతిప్పుకుంటున్నారు. కాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వాహణకు ముందే కులగణన చేపట్టి అన్ని సామాజికవర్గాలకు జనాభా దామాషా పద్ధతిన రిజర్వేషన్లు ఖరారు చేస్తామని ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేసేలా రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించగా తొందరలోనే గ్రామపంచాయతి మొదలు మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ వస్తుందన్న గంపేడాశతో ఆశావాహులు ఓటర్ల ప్రసన్నం కొరకు ముమ్మర ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నారు.అయితే ఎంకి పెళ్ళి సుబ్బి చావుకొచ్చిన చందంగా నిత్యం స్థానికంగా ఎవరో ఒకరు మృతిచెందడం, వేరేకరి ఇండ్లలో పెళ్ళి తదితర శుభకార్యాలు జరుగడంతో స్థానిక ఎన్నికల ఆశావాహులు తమ తమ అనుచరగణంతో అక్కడికి చేరుకొని పైపైకి ప్రేమగా పలుకరిస్తూ, పరామర్శిస్తూనే తొందరలోనే ఎన్నికలు జరిగితే ఈ బాద తప్పుతుండే అని లోలోపల గొనుగుకుంటున్నట్లు తెలిసింది. స్థానికంలో పోటీచేసి ఎలాగైనా గెలువాలన్న ఆశతో దాచిపెట్టిన డబ్బులు రిజర్వేషన్ల ఖరారు, ఎన్నికలకు ముందే ఖర్చై పోతుండడంతో ఆశావాహులైన వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నట్లు విశ్వసనీయసమాచారం. ఏది ఏమైనా ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బరిలో నిలిచేందుకు ప్రధానంగా ఔత్సాహికులైన యువతతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తమ తమ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

## అంగన్వాడీ సహాయకురాలికి ఉత్తమ సేవా పురస్కారం

★క్రీడారంగంలో జాతీయ స్థాయి అవార్డు పొందిన, పిల్లలకు సేవలు




కందుకూరు, మేజర్‌న్యూస్( మార్చి 07): కందుకూరు మండలం గుమ్మడవెల్లి తండా అంగన్వాడీ సహాయకురాలు అరుణకు ఉత్తమ సేవా పురస్కారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్‌ల చేతుల మీదుగా అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రీడారంగంలో జాతీయ స్థాయిలో అవార్డు పొందిన అరుణ ఆయాగా వృత్తి ధర్మంలో భాగంగా పిల్లలకు సేవలు అందిస్తూ ప్రశంసలు పొంది, కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో అభినందిచారు. కార్యక్రమంలో సీడీపీవో శాంతిశ్రీ, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 7)ః ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కల్చరల్ ప్రోగ్రాం మేనేజర్ లింగాస్వామి అన్నారు. తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటి, వైఆర్‌జీకేర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ స్కీం ప్రాజెక్టు ఆధ్వర్యంలో చేవెళ్ల బస్టాండ్ ఆవరణలో ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎయిడ్స్ అంటు వ్యాధి కాదన్నారు. తెలియని వ్యక్తులతో సెక్సువల్ సంబంధాల వల్ల ఎక్కువ వచ్చే అవకాశం ఉందని, యువతీ, యువకులు పెళ్లికి ముందు ఎవరితో అక్రమ సంబంధాలు పెట్టుకోవద్దని సూచించారు. అనంతరం సుఖవ్యాధులు, క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నటరాజ్ కల్చరల్ మెంబర్ ప్రియా, టిజిఎస్‌ఏసీఎస్ సీపీవో శ్రీనివాస్, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ ప్రతాప్‌రెడ్డి, వైఆర్‌జీకెర్ స్వచ్ఛంద సంస్థ లింక్ వర్కర్స్ స్కీం జిల్లా కోఆర్డినేటర్ రాంరెడ్డి, సూపర్ వైజర్ రాములు, లింక్ వర్కర్ అనిత తదితరులు ఉన్నారు.

## జల్ పల్లిలో వాహనాల తనిఖీలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 07): జల్ పల్లి మున్సిపాలిటీ, ఎయిర్పోర్ట్ రోడ్డు, ముత్యాలమ్మ ఆలయ సమీపంలో రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు, మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను, కార్లను ఆపి తనిఖీలు చేపట్టారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. గంజాయి, మాదకద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటి రవాణా అరికట్టేందుకు వాహనాల తనిఖీలు చేపట్టామన్నారు. అలాగే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడప రాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాండ్ గ్రాబింగ్ పాల్పడుతున్న ముఠా అరెస్ట్



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )ల్యాండ్ గ్రాబింగ్ పాల్పడుతున్న ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో డిసిపి సిహెచ్ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు.... బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్లోని పద్మ శ్రీ హిల్స్ లో వనీత చౌదరి కి చెందిన 600 గజాల ప్లాట్ ఉంది. అయితే ప్రస్తుతం ఆమె తమిళనాడులో ఉంటుందని తెలి పారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు ఫోర్జరీ చేసి అమ్మినట్లు ఆమెకు తెలియడంతో రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేయగా 15 మంది నిందితులు కలిసి ల్యాండ్ గ్రాబింగ్ కు పాల్పడినట్లు గుర్తించారు. ఈ 15 మంది నిందితులంతా 600 గజాల స్థలానికి నకిలీ పత్రం సృష్టించి ప్లాట్ యజమాని కెనడాలో ఉంటుందని, నకిలీ స్టాంపులు తయారు చేసి మూసాపేట్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్లాటును శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డిలకు 4.26 కోట్ల రూపాయలకు విక్రయించి నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. 7 మంది నిందితులు ఇమ్మానియేల్, దివాకర్ వర్మ, పాల్సన్ సుభాషిని, నాగేష్ అలియాస్ నాగేశ్వర రావు, పుష్ప కుమార్, చంద్రమోహన్, వలిలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 1.69 కోట్ల నగదు, 3 కార్లు, ఏడు సెల్ ఫోన్లు, నాలుగు నకిలీ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నకిలీ స్టాంపులు 3 కిలోల నకిలీ బంగారు బిల్లులు స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకురాలు శివగంగా పుట్టినరోజు



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 7)ః మణికొండ మున్సిపల్‌లోని కాంగ్రెస్ నాయకురాలు శివగంగా జన్మదినం సందర్భంగా మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి ఆద్వర్యంలో నాయకులతో కలిసి శివగంగ తో కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధోళు శ్రీరాములు, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్ కుమార్, విజయ్‌రెడ్డి, గంగాధర్ ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హైతాబాద్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



షాబాద్ మేజర్ న్యూస్ ( మార్చ్ 07 ) :శుక్రవారం వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వెల్స్పున్ ఫ్లోరింగ్ హెచ్ ఆర్ హెడ్ సుధీర్ కుమార్ మరియు వెల్స్పున్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ సురేఖ తో కలిసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత మాట్లాడుతూ మహిళలు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. మహిళలు వివిధ నైపుణ్యాలను నేర్చుకుని, ఆత్మవిశ్వాసంతో తమ కుటుంబాలకు ఆసరాగా ఉండాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ సూచించారు. ఎన్ ఆర్ పి శారద మహిళలు పోషకాహారము తీసుకొని తమ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని అన్నారు. డాక్టర్ మల్లిక్ సింగరాజు మహిళలకు వచ్చే కాన్సర్ సమస్యల గురించి వివరించారు. షాబాద్ ఎంఈఓ లక్షణ్ మహిళలు శక్తి స్వరూపిణులు వారు ఏదైనా సాదించగలరు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, పొదుపు సంఘాల మహిళలు, విద్యార్థులు,వెల్స్పున్ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్నేహితులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 07)ః రంజాన్ మాసం సందర్భంగా సిద్ధాపురం చంద్రశేఖర్ స్నేహితులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. హిందూ ముస్లిం అనే తేడాలేకుండా ప్రతి ఒక్కరికి సోదరా భావం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిరాజోద్దిన్, చంద్ర శేఖర్, బిక్షపతి, ఆశ్వక్, రియాజ్, ఇర్ఫాన్ తదితరుల పాల్గొన్నారు.

## కేపీఆర్ఐటి కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 07) : అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని హైకోర్టు న్యాయవాది కీర్తి ఆనంత తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘణపూర్ లోని కేపీఆర్ఐటి కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో ఎదగాలని సూచించారు. ఈ వేడుకలలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఇంటరాక్టిన్ సెషన్లు, ప్యానెల్ డిస్కషన్లు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్సీషియం కంపెనీ హెడ్ బిజినేస్ పార్టనర్, టాలెంట్ మేనేజ్‌మెంట్ సుజితా రావూరి, వెరిటాస్ ప్రైమ్ ల్యాబ్స్ సంస్థ హెచ్.ఆర్ బిజినేస్ పార్టనర్ రిధిమా రావు, కేపిఆర్ఐటీ డైరెక్టర్, స్ట్రాటజీ కొమ్మ్యూరి దివ్య రెడ్డి, డైరెక్టర్ కేపిఆర్ఈఎస్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్, కేపిఆర్ఐటి ప్రిన్సిపల్ డా.రవీంద్ర ఏక్టార్కర్, కేపిఆర్ఐటిసీఓఈ ప్రిన్సిపల్ డా.శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భర్త్‌సర్టీఫికేట్ లింక్‌తో ఆధార్‌కార్డు రాలేదు

★పేద విద్యార్థులు చదువుకు దూరం ★అర్హులైన అందరికి ఆధార్ ఇవ్వండి.





మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి07)పేద వాడికి విద్యా ,వైద్యమే ప్రధానం అలాంటిది ప్రతి దానికి నేడు ఆధార్‌కార్డు లింకు పెట్టడంతో పేదలు అటు విద్యకు,ఇటు వైద్యానికి సైతం నోచుకోవడంలేదనే ఆరోపనలు మండలంలో ఉన్నాయి.ఆధార్‌కార్డు లేదనీ కారాయలయాల చుట్టూ అధికారుల చుట్టూ తిరిగిన ప్రయేజనం లేకపోవడంతో అమాయకులైనా పేదలు పాఠశాలకు దూరంగా ఉంచి ఇంటిలోనే ఉంచితమకు తోచిన పనులు చేసుకుంటున్నారు.

మర్పల్లి మండల కేంద్రానికి చెందిన బక్క చింటూకు ఐదుగురు పిల్లలు పెద్ద పాపమం డల కేంద్రంలోని ప్రతిభ పాఠశాలలో 3వ తరగతి వరకు చదివింది ఆధార్‌కార్డుల గురించి వారు ఎన్నో సార్లు చెప్పారు.భర్త్ సర్టిఫికట్ లేనిదే ఆధార్‌కార్డు ఇవ్వమనీ ఆధార్‌సెంటర్ వారు తెలుపడంతో తమకు దిక్కు తోచకా ఎక్కడ తిరుగాలో తమకు తెలియక పోవడంతో ఇంట్లోనే ఉంటుందనీ రెండవ పాపా తమ పుట్టింట్లో పట్లూర్ గ్రామంలో ఉంటుందనీ ఆమేకు కూడా ఆధార్‌కార్డు లేదనీ వారు విలేఖర్లకు తెలిపారు.కొందరు అధికారులు వికారాబాద్‌కు వెళ్లి ఆర్డీఓకు ధరఖాస్తులు చేసుకుం టే భర్త్‌సర్టీఫికేట్ వస్తుందనీ తెలిపారనీ తెలియక తిరిగి తిరిగి అలసిపోయామనీ వారు తెలిపారు. ఆధార్‌కార్డు లేనిదే విద్య,వైద్యం ఫ్రీగా ఉండదనీ ఆధార్‌కార్డు కోసం లింక్‌పెట్టడం వలన పేదఇటు విద్యకు,అటు వైద్యానికి దూరమై చివరు చిపోవాల్సిందేనా? అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూన్నారు.ఏలాంటి శరతులు లేకుండా ఆధార్‌కార్డు లేని ప్రతి అర్హులకు ఆధార్‌కార్డులు వచ్చేలా చూడాలనీ కొందరు పేర్కోంటున్నారు. మా పిల్లలకు ఆధార్‌కార్డులు ఇప్పించండి;బక్కచింటు,స్వప్న మండల కేంద్రానికి చెందిన బక్క చింటూ స్వప్నలకు ఐదుగురు పిల్లున్నారు.ఆధార్‌కార్డుల కొసం పలు సార్లు అధికారులకు ఆధార్‌కార్డు సెంటర్లకు వెళ్ళామనీ భర్త్‌సర్టీఫికేట్ లేనిదే ఆధార్ రాదంటూ ఆధార్‌సెంటర్ వారు తెగేసి చెప్పారనీ మాప్లిలలు కూడా అందరి పిల్లల లాగా చదువు కోవాలనీ అనుకుంటున్న ఆధార్‌కార్డు లేక చదువు దూరమవుతున్నార నీ మా పిల్లలకు కూడా ఆధార్‌కార్డులు వచ్చేలా చూడాలనీ బక్కచింటు,స్వప్నలు కోరుతున్నారు.

## నక్ష రోడ్డును కాపాడాలని తాసీల్దార్‌కు వినతి

★ మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ యాదవ్





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 07)ః అలియాబాద్-మజీద్‌పూర్ గ్రామాలను కలిపే నక్ష రోడ్డును కాపాడాలని మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం తాసీల్దార్ యాదగిరిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సగ్గు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు ఈ రహదారిని కబ్జా చేసి గేటు ఏర్పాటు చేశారని తెలిపారు. పాదచారులు, పశువుల కాపరులు, అలాగే హెచ్‌బీఎల్, ఎంసీడీ, మజీద్‌పూర్‌లోని విత్తనాల కంపెనీలు వెళ్లే కూలీలు ఈ రోడ్డును అధికంగా ఉపయోగిస్తారని చెప్పారు. రోడ్డుపై అక్రమంగా గేటు వేసిన కారణంగా గ్రామ ప్రజలు, రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ నక్ష రోడ్డును ఎవ్వరూ ఆక్రమించకుండా కాపాడాలని తాసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 07)ః దోమ మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి మాత్రుమూర్తి కుదుర్మల్లా రాంచెంద్రమ్మ దశ దిన కర్మ కార్యక్రమం శుక్రవారం జరిగింది.పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాళులు అర్పించారు. దోమ, గండెడ్ దౌల్తాబాద్, మాజీ జడ్పీటీసీ లు నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ హరిప్రియ, ప్రవీణ్ రెడ్డి, పరిగి, దోమ, ఎంపీపీలు అరవింద్ రావు అనసూయ సొసైటీ చైర్మన్లు శామ్ సుందర్ రెడ్డి,యాదవ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పార్టీల అధ్యక్షులు వైస్ ఛైర్మెన్ భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, గండిడ్ కులకచర్ల నాయకులు ఉమ్మడి జిల్లా గ్రంథాలయం చైర్మన్ గోపాల్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి రాగ్యరీ శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి,మహ్మదాబాద్ అశోక్ రెడ్డి,హరి కృష్ణ,శంకర్ పలు పార్టీల మండల అధ్యక్షులు అంజనేయులు,గోపాల్ గౌడ్,విజయ్ కుమార్ రెడ్డి, బోయిని లక్ష్మయ్య, రాజగోపాల్ చారి, మాజీ ఎంపీటీసీలు సర్పంచ్ లు సొసైటీ డైరెక్టర్లు తెరాస నాయకులు నివాళుల కార్యక్రమం లోతదితరులు పాల్గొన్నారు.

## శివారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర



దోమ, మేజర్ న్యూస్ (మార్చి 07)ః స్వగ్రామం దోమ మండలపరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో టి. మధుకర్ రెడ్డి,టి. అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ టి.నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ చెన్నయ్య దోమ మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ జి.శ్రీకాంత్ రెడ్డి, పండరయ్య, లక్ష్మీ నారాయణ,సత్యనారాయణ, శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్‌లు రికవరీ..బాధితులకు అందజేత



కొడంగల్, మార్చి 7 (మేజర్ న్యూస్): పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను రికవరీ చేసి బాధితులకు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై జీవీ.సత్యనారాయణ అందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పీఎస్ పరిధిలో మొబైల్ ఫోన్‌లు పోగొట్టుకున్న 10 మంది బాధితుల ఫోన్‌లను రికవరీ చేసి అప్పగించినట్లు తెలిపారు. ఫోన్‌లను రికవరీ చేసేందుకు అమల్లోకి తీసుకొచ్చిన సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) సత్ఫలితాలను ఇస్తుందని తెలిపారు. కొడంగల్‌కు చెందిన చంద్రశేఖర్, రాజు, చెన్నకేశవులు, కస్తూర్‌పల్లికి చెందిన మొహ్మద్ అఫ్జల్, చిట్లపల్లికి చెందిన బిచ్చప్ప, మైసమ్మతండాకు చెందిన శంకర్, రేగడిమైలారంకు చెందిన చైతన్య, ఐనన్‌పల్లికి చెందిన నర్సిములుతో పాటు మరో ఇద్దరు తమ ఫోన్‌లు పోగొట్టుకుపోయాయని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులకు అందించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్‌లు అందుకున్న బాధితులు ఎస్సై, పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు :చీఫ్ సూపరిండెంట్ అన్వర్




పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 07): శుక్రవారం మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. ఉదయం 8.30 నిమిషాలకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకుంటున్నారు. మొదటి రోజు నలుగురు, రెండవ రోజు ఇద్దరు విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షల చీఫ్ సూపర్‌డెంట్ అన్వర్ తెలియచేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు. కాగ పరీక్ష కేంద్రం వద్ద పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు చుట్టు పక్కల ఉన్న జిరాక్స్ సెంటర్‌లను మూయించడం జరిగిందరన్నారు .పరీక్ష నిర్ణిత సమయానికి విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయిన కేంద్రంలోని అనుమతించ వద్దని ఇంటర్ బోర్డు నిబంధనలు విధించడంతో విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు.

## పెద్దేముల్ సోసైటీలో యూరియ సిద్దం : రూ.270లకు బస్తా



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(మార్చి 07):పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘంలో యూరియ అందుబాటుల్లో ఉందని పెద్దేముల్ రైతు సేవా సహకార సంఘం మేనేజర్ మురళీగౌడ్ శుక్రవారం తెలియచేశారు. కావలసిన రైతులు పట్టా పాసుబుక్ తీసుకోచ్చి యూరియ తీసుకెళ్లాలన్నారు. గత వారం రోజుల క్రితం 560 బస్తాలు విక్రయాలు చేయడం జరిగిందని, మళ్లీ శుక్రవారం సుమారు 500 బస్తాల యురియ రావడం జరిగిందన్నారు..ఓ యూరియ బస్తా రూ.270లకు విక్రయాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రైతులు ఈ విషయాన్ని గమనించి యూరియ అవసరం ఉన్న రైతులు తీసుకెళ్లాలన్నారు. ముఖ్యంగా చెరుకు పంటలతో పాటు వరి పంటలకు యూరియ ఎరువులు అవసరం ఉందని రైతులు అంటున్నారు.ప్రస్తుతం మార్కెట్లో రూ.300 నుండి 320 రుపాయల వరకు విక్రయాలు చేయడం జరుగుతుందని రైతులు చెబుతున్నారు.

## ఇప్పాయిపల్లిలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 07)ః కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలతో బయలుదేరి ఊరేగింపు నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో ఆటపాటలతో, పోతురాజుల విన్యాసాలు కనుల పండుగగా ఊరేగింపు జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామదేవతను దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు మహిళలు యువతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 07)ః వైద్య ఆరోగ్యశాఖలోని గెజిటెడ్ అధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నేడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై వెంకటరమణ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్ర యాదవ్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏ. చంద్ర ప్రకాష్, ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ డెమో వి. శ్రీనివాసులు, చండీశ్వరి డిపిహెచ్ఎన్ఓ, ఆఫీస్ సూపరిండెంట్ నర్సింహులు, హెల్త్ ఎడ్యుకేటర్లు రేణు కుమార్, రజిత, రాజేశ్వరి, శాంత మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వలస వచ్చి.. మద్యానికి బానిసై..!




▶▶ పగలు రెక్కి ... రాత్రుళ్లు చోరీ

▶▶ తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు

▶▶ నిందితుల అరెస్టు- రిమాండ్‌కు తరలింపు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 07): వారిద్దరు బతుకు దెరువు కోసం ఇతర రాష్ట్రం నుండి వలస వచ్చారు. ప్రైవేటు కంపనీలలో కూలీ పని చేసుకుంటున్న వారు మద్యానికి బానిసయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈజీ మనీ కోసం దొంగతనాలు చేయాలను నిర్ణయించుకున్నారు. ఇంకేముంది పథకం ప్రకారం పగటి వేలలో కాలనీలలో రెక్కీ చేస్తూ తాళం వేసి ఉన్న ఇళ్ల సమాచారాన్ని సేకరిస్తారు. ఇరుగుపొరుగు వారు లేని సమయం చూసి రాత్రుళ్లు ఆ ఇండ్లలోని చొర బడి ఉన్నందంతా దోచుకుపోతారు. ఈ తరహాలో తాళం వేసి ఉన్న ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న నిందితులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ సిఐ విజయ్‌కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రదీప్ సూర్యవంశీ, అమిత్ చౌహాన్‌లు బ్రతుకు దెరువు కోసం షాద్‌నగర్ పట్టణానికి వలస వచ్చి స్థానిక శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. కూలీ పనిచేసే వీరు మద్యానికి బానిస కావడంతో ఈజీ మనీ కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పగటి పూట కాలనీల్లో తిరుగుతూ తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని రాత్రి సమయంలో చోరీకి పాల్పడటం అలవాటు చేసుకున్నారు. ఇందులో బాగంగానే పట్టణంలోని ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన శానమోని నర్సింలు గత నెల 20న తన వివాహ వేడుక ఉండటంతో ఇంటికి తాళం వేసి నందిగామ మండలంలోని తన స్వంత గ్రామమైన అంతారం కు వెల్లిపోయాడు. 26న నర్సింలు ఇంటి తలుపులు తెరచి ఉండటం గమనించిన అదే కాలనీకి చెందిన విష్ణుమూర్తి అతడికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. దీంతో ఇంటికి చేరుకున్న నర్సింలు బీరువాలో ఉన్న బంగారు వస్తువులు, కొంత నగదు కనిపించక పోవడంతో షాద్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధతుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో మార్చి5న మద్య ప్రదేశ్‌కు చెందిన ప్రదీప్ సూర్యవంశీ, అమిత్ చౌహాన్ లను అదునులోనికి తీసుకుని విచారించగా రెండు ఇళ్లలో దొంగతనం చేసినట్లు నేరం అంగీకరించారు. నిందితుల నుండి వన్‌గ్రామ్ గోల్ట్‌కు చెందిన రెండు నల్లపూసల దండ, ఒక జత గాజులు , చైన్, ఉంగరము, చిల్లర నగదు, వెండి మూతను స్వాదీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ డిసిపి బి రాజేశ్ పర్యవేక్షణలో అడీషనల్ డిసిపి రామ్‌కుమార్, ఏసిపి రంగస్వామి ఆద్వర్యంలో పట్టణ సిఐ విజయ్‌కుమార్ , డిఐ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో డిఎస్ఐ శివారెడ్డి, కానిస్టేబుల్‌లు మోహన్, జకీర్, కరుణాకర్, రఫీలు కేసు చేదనలో చాకచక్యంగా వ్యవహరించారని, వారికి తగిన రివార్డులను ఉన్నతాధికారుల ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

– ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 7)ః ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 16మంది లబ్దిదారులకు మంజూరైన రూ.16లక్షల 1వెయ్యి 856లు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరంలాంటిదన్నారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పెంటయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి, పడాల రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణయ్య, సిబ్బంది ఉన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

▶▶ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రతి నెల ఒకటోతారీకు అందించాలి ▶▶ సీఐటీయూ జిల్లా నాయకులు యు.బుగ్గప్ప

యాలాల మేజర్ న్యూస్ (మార్చ్ 07)ః మండలం గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలి సీఐటీయూ జిల్లా నాయకులు యు.బుగ్గప్ప డిమాండ్ చేస్తూ యాలాల్ మండల పరిషత్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన చేసి అనంతరం కార్యాలయ సినియర్ అసిస్టెంట్ యాదగిరి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ... కార్మికుల జీతాల పెంపుదల కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గతంలో నిర్వహించిన సమ్మె సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మేము అధికారంలోకి వచ్చిన వెంటనే జీతాల పెంపుదల చేస్తామని ప్రతి కార్మికునికి కనీసవేతనం 26వేలు చెల్లిస్తామని,ప్రతి నెల ఒకటోతారీకు వేతనం కార్మికుల అకౌంట్ లో జమ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది అని విమర్శించారు. ఎప్పటికైనా రాష్ట్రప్రభుత్వం అలోచించి గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచాలని అన్నారు. పంచాయతీల నుండి పంపిన చెక్కులు ఎస్టీఓలలో నిలిచిపోయి కార్మికుల వేతనాలు అందని పరిస్థితి ఉందన్నారు. వేతనాలు సకాలంలో అందించే



విదంగా చర్యలు చెప్పట్టాలని అన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ కార్మికులకు ఒకపూట పనులకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో గ్రామ పంచాయతీ కార్మికులను ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు హరీఫ్, మొగులయ్య,అక్బర్,గోవింద్, రాములు, సరస్వతి మొగులమ్మ, సుజాత, చంద్రప్ప, శ్యామమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

డీఆర్‌డీఓ సాంబశివరావు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 08)ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తుర్కపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళ సంఘాల సభ్యురాళ్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ సాంబశివరావు పాల్గొని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఉద్యోగ, రాజకీయ, వ్యాపార రంగాల్లో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటి పనులతో పాటు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటూ ముందుకు సాగుతుండటం గర్వకారణమన్నారు.అనంతరం గ్రామసభ నిర్వహించి, గ్రామంలో మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, చెత్త సేకరణ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మండల విజయ్ కుమార్, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వప్నం సాకారం అయ్యేనా వివక్ష తొలిగేదెన్నడో...

★ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 07) : రోజులు, నెలలు, సంవత్సరాలు కాలగర్భంలో కలిసిపోతున్న ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా, చట్టాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు ఉన్నప్పటికి మహిళలపై ఏదో ఒక చోట నిత్యం వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జరుపుకుంటున్నా వేడుకలకు మాత్రమే పరిమితమయ్యే పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ114 సార్లు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా మహిళల పరిస్థితి మారింది.ఆకాశంలో సగమైన మహిళలపై నేటికి వివక్షత తొలగడం లేదు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలు రూపొందించిన అమలులో నిర్లక్ష్యం , అవగాహన రాహిత్యం ఫలితంగా అలంకారప్రాయంగా మిగులుతున్నాయి. చిరకాల స్వప్నమైన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టిన ఆచరణలో అమలు జరగవలసి ఉంది. ఇంట, బయట, ఎన్నో రకాలుగా మానసిక, శారీరక సమస్యలు ఎదుర్కొంటూ మొక్కవోని ధైర్యంతో ముందడుగు వేస్తూ అన్ని రంగాల్లో మహిళ కవల కాదు సబల అని నిరూపిస్తూ మహిళా సాధికారికపై నేటి సమాజంలో మహిళ మండుతున్న అగ్నిగుండంలా మారుతుంది. స్త్రీ అంటే కేవలం వంటింటికే పరిమితం అనే విధంగా పురుషాధిక్య ప్రపంచం భావిస్తుంది. కానీ మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మహిళల్లో జాగృతం వికసించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పొలం పనులు దగ్గర్నుంచి కంప్యూటర్ ఆపరేటర్ వరకు పరిశ్రమల్లో పురుషులతో సమానంగా రాత్రి, పగలు శ్రమిస్తున్నా, కష్టానికి తగిన ఫలితం లభించడం లేదు. కట్టుబొట్టు ఆచారాలతో వేరుచేసి చిన్నచూపు చూసే పరిస్థితి నేటి సమాజంలో దాపరించింది. దుర్భరమైన పరిస్థితుల నుంచి విముక్తి పొందేందుకు ఎందరో మహిళలు జాతిపై పోరు నడిపిన సాధికారత సహకారం కాక మహిళల వేదన అరణ్య గోచరంగా మారిందని పలువురు మహిళలు వాపోతున్నారు. పురుషులతో సమానంగా జీవించే అవసరమైన స్వప్నం కోసం హక్కుల సాధన కోసం ఈ మహిళా దినోత్సవం లోతైనా నాంది పలకాలని ఆశిద్దాం.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 07)ః దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద పదిలక్షల సీసీ రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొగులయ్య, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డి.శేఖర్,గ్రామ కమిటీ కార్యదర్శి ఇ. గురుగౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, కుంట లింగప్ప, మాజీ ఉపసర్పంచ్ గఫర్, కే చందర్, పి వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించుకుందాం ..

## కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఇసామియా బజార్ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 13 నుండి 18 వరకు బ్రహ్మాండంగా నిర్వహించుకుందామని కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ బీశ్వ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిహెచ్ఎంసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ , పోలీస్, ట్రాఫిక్ విభాగాల అధికారులు ప్రత్యేక ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కోరారు. ఏ ఎం హెచ్ ఓ, ఇంజనీరింగ్, డీజీఎం, వాటర్, ఎంటమాలజీ ,యు బి డి , మస్కిటో ఫాగింగ్, స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ , ఫైర్ విభాగాల అధికారులతో చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. మార్చి 13న ప్రారంభమయ్యే నరసింహస్వామి ఉత్సవాలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గడిచిన బ్రహ్మోత్సవాలలో అందించిన సహకారాన్ని యధావిధిగా ఈ ఏడాది ఉత్సవాలలో అందించి విజయవంతం అయ్యేవిధంగా సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. 16న స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతున్నందున, ప్రత్యేకంగా బందోబస్తు ,ఊరేగింపుకు కావాల్సిన వీధి దీపాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రతిరోజు వాటర్ విభాగం నుండి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఉన్నారు. ముందస్తుగా గుంతలుగా ఉన్న రోడ్లు ను, బీటీతో మరమ్మత్తులు చేయాలన్నారు. మహిళా కానిస్టేబుల్స్ తో దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భీశ్వ ఓం ప్రకాష్, దేవాలయ కమిటీ సభ్యులు అనిల్ గుప్తా , రాకేష్, సంజయ్ గనాటే ,కావ్య, శ్రీకాంత్ ,ఆశిష్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ వారిచే ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిధిగా పాల్గొన్న మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న







వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఎన్రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్లోని లిటిల్ ఫ్లవర్ గ్రామర్ స్కూల్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి బిఎన్రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న ముఖ్య అతిధిగా హాజరై మహిళల అభ్యున్నతితోనే సమాజం పురోభివృద్ది సాధిస్తుంద న్నారు. ఒకనాడు వట్టింటికే పరిమితమైన నేడు కుటుంబ పోషణలో భాగస్వామి అయిందని తద్వారా కుటుంబ అభివృద్దితో పాటు సమాజాభివృద్దిలో కూడా మహిళల భాగస్వామ్యం పెరిగిందన్నారు. మహిళల శక్తి సామర్థ్యాలు సమాజానికి సంపూర్ణంగా ఉపయోగపడితేనే అభివృద్ధి సాధ్యమనే భావనను చాలా మంది ప్రముఖులు వ్యక్తీకరిస్తుంటారని గుర్తు చేశారు. ఎంతో మంది మహిళలు నేడు విధ్యార్దులను విద్యా వంతులుగా తీర్చి దిద్దే పవిత్ర మైన ఆధ్యాపక వృత్తిలో రాణిస్తు సమాజ ఉన్నతి కోసం తమ వంతు పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న సంతోషం వ్యక్తం చేశారు. పాలక వర్గాలు జనాభా ప్రాతిపాదికన మహిళలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆమె ఆకాంక్షించారు. సాహెబ్నగ్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ వేడుకల కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ స్వదేశి పాలోజు, ఇన్చార్జ్లు సునీత, సుజాత, పుష్ప, ఆధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అధికారిని శీతల్ చౌహాన్ కు మహిళారత్న పురస్కారం ప్రధానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రతి మహిళ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ అడుగు ముందుకేయాలని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ మరియు ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ వి బాలక్రిస్టారెడ్డి అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మాసబ్ ట్యాంక్ లోని హైయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయం సమావేశ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇంటెల్లెక్చువల్స్ ఫోరం వారు అందిస్తున్న ఈ ఏడాది మహిళా రత్న పురస్కార్ 2025 ను తెలంగాణ రోడ్డు రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ శీతల్ చౌహాన్ కు ప్రొఫెసర్ వి. బాలకృష్ణ రెడ్డి తోపాటు ఇతర అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా శాలువా, జ్ఞాపికలు, పూలమాల, సర్టిఫికెట్ తో పాటు కిరీటంను బహుకరించి ఘనంగా సత్కరించారు. మహిళలు విద్యాపరంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యేక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం ,టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళ సాధకారలు సాధన దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. మహిళలు శారీరకంగా బలహీనులే కావచ్చు కానీ ప్రతిభలో మాత్రం శక్తివంతురాలని అభివర్ణించారు. ప్రముఖ యోగ ట్రైనర్, అడ్వకేట్, జాయ్ ఆఫ్ యోగ డైరెక్టర్, సంస్థ ట్రెజరర్ యు వి నాగలక్ష్మి మాట్లాడుతూ.. మహిళా అభివృఎద్ధి సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవితేజ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా దూసుకు వెళ్తున్నారని అందుకు మనందరం ప్రోత్సహించాలని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్అక్తర్ అలీ ప్రసంగిస్తూ తల్లిగా భార్యగా, కుమార్తెగా, మహిళా పాత్ర మన జీవితాల్లో చాలా కీలకమైనదని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శీతల్ చౌహాన్ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి విద్యాపరంగా ఎలా ఎదిగాను అనేది ఉదాహరణలతో వివరించారు. ఈరోజుఈ స్థాయికి గల కారణం తమ తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సూచనలు అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కౌన్సిలర్ ఎడ్యుకేషన్ సిబ్బంది, సంస్థ కోఆర్డినేటర్లు సి. రాజేందర్ ముదిరాజ్, కుమారి సృజన గౌడ్, కుమారి రేసు వైష్ణవి కుమారి యాసిన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# చిన్నారి బాలుడికి వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన బిఎస్ఆర్ దంపతులు

- యాభై వేలు అందించిన సరళశ్రీనివాస్ రెడ్డి
- మానవత్వం చాటుకున్న బుయ్యాని దంపతులు



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 07)ః అరుదైన కాలేయ వ్యాధి తో బాధపడుతున్న మాస్టర్ వశిష్ట కి ఆర్థిక సహాయం చేయడానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ యాజమన్యులైన బుయ్యాని సరళశ్రీనివాస్ రెడ్డి లు ముందుకు వచ్చారు. తాండూరు నియోజకవర్గం యాలాల మండలం సంగెం గ్రామానికి చెందిన భానుప్రియ, శివకుమార్ దంపతుల తొమ్మిది నెలల బాబు మాస్టర్ వశిష్ట అరుదైన కాలేయ వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్స నిమిత్తం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం కావడంతో పలువురిని వేడుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ రెడ్డి,ఆయన సతీమణి ఐన సరళారెడ్డి లు ముందుకు వచ్చి మానవతా దృక్పథం తో స్పందించి తమవంతు సహాయంగా శుక్రవారం నాడు యాభై వేల రూపాయలను అందించారు. మానవతా దృక్పథంతో ప్రతిఒక్కరూ ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందించాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# తహశిల్తార్ కార్యాలయం ముందు చలివేంద్రం తహాశిల్దార్ మునీరోద్దీన్.



మర్పల్లి మేజర్న్యూస్ (మార్చి07)మర్పల్లి మండల కేంద్రంలోని తహాశిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం నాడు తహాశిల్దార్ మునీరోద్దీన్ చలివేంద్రాన్ని ప్రారంభించారు.నాయకులు యు.రవిందర్, మల్లేశ్యాదవ్, మార్కెట్వైస్చైర్మన్ మల్లేశశయాదవ్,సర్వేశ్,సలీం లు మాట్లాడుతూ వేసవి రాకముందే ఎండలు తీవ్రంగా ఉన్నాయనీ కార్యాలయానికి వచ్చే లబ్ధి దారులు నీటి వసతి లేక పోవడంతో హోటళ్ళను ఆశ్రయిస్తూన్నారనీ తహాశిల్దార్ మునీరోద్దీన్ గ్రహించి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఏంతో ఉపయేగకరంగా ఉంటుందనీ పేదలకు మంచినీరు కొనే స్తోమత లేకుండా చలివేంద్రం ఏర్పాటుకు కృషిచేసిన తహాశిల్దారకు అందరు కృతజ్ఞతలు తెలిపారు.వేసవిలో దాతలు అక్కడక్కడ ఈలాంటి చలివేంద్రాలను ఏర్పాటుచేయాలనీ నాయకులు కొందరు కోరారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలి

### దోమ మండల విద్యాధికారి వెంకట్



దోమ, మేజర్న్యూస్ (మార్చి 07)ః దోమ మండల విద్యాధికారి ఇ.వెంకట్ దోమ మండల పరిధిలోని గుడూర్, దొంగ యెన్కెపల్లి, రత్నా నాయక్ తాండ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యంను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పరిశీం చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం అందించాలని చూచించారు, వారం లో మూడు రోజులు గుడ్లు అందించాలని చూచించారు.ఎఫ్ ఏ 3 పరీక్షల మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలని,ఈ నెల 15వ తేది వరకు విద్యార్థులకుఎఫ్ ఎల్ ఎన్ లో భాగంగా ఎండ్ లైన్ టేస్ట్ నిర్వహించి మార్కులు ఆన్లైన్లో నమోదు చేయాలని చూచించారు. ఈ కార్యక్రమం లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.